***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 19 జూన్, 2017.**

# అక్రమ అరెస్టుకు ఖండన

ప్రకాశం జిల్లాలో దళితుల ఆందోళనకు మద్దతు తెలపడానికి వెళ్తున్న సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, తదితరులను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరపల్లి గ్రామంలో 42 దళిత కుటుంబాల వారు, గత 70 సంవత్సరాలుగా 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగుజేసుకుంటున్నారు. వీరిలో కొందరికి 1966లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ భూమి నుండి దళితులను వెళ్లగొట్టడానికి ప్రయత్నాలు చేశారు. దీనిపై హైకోర్టు దళితులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. మళ్ళీ తిరిగి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ప్రోద్బలంతో వీరిని ఖాళీ చేయించడానికి స్థానిక పెత్తందార్లు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై సాగుదార్లు హైకోర్టును ఆశ్రయించగా వారిని ఖాళీ చేయించ వద్దని ఆదేశించింది. అయినా అధికార పార్టీ నాయకులు కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు సైతం వారికి అండగా నిలుస్తున్నారు. దీనిపై గత కొంతకాలంగా దళిత కుటుంబాలు అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా తెలుగుదేశం నాయకుల చర్యలు మాత్రం ఆగడంలేదు. ఈ నేపథ్యంలో దళితుల పోరాటానికి మద్దతు తెలపడానికి వెళ్ళిన సిపియం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు 500 మంది పోలీసులను గ్రామం చుట్టూ మోహరించి భయాందోళనలకు గురిజేస్తున్నారు. సంఘీభావంగా వెళ్తున్న నాయకులను దారిలోనే బస్సులోనుండి బలవంతంగా దించి అరెస్టు చేశారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధుతోపాటు జిల్లా కార్యదర్శి పి.ఆంజనేయులు, జాలా అంజయ్య, హనుమంతరావు తదితరులను అరెస్టు చేశారు. వారందరినీ వెంటనే విడుదల చేయాలని, హైకోర్టు తీర్పు ప్రకారం దళితుల భూమి సాగుకు ఆటంకం కలిగించేవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

పోలీసుల నిర్బంధ చర్యలను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |